క్లుప్తంగా

క్లౌడ్ టెక్నాలజీపై విద్యార్థులకు అవగాహన



శివ పట్నాయక్‌ను అభినందిస్తున్న రిజిస్ట్రార్ పల్లవి, తదితరులు

నెల్లిమర్ల రూరల్: మండలంలోని టెక్కలి సెంచూరియన్ విశ్వ విద్యాలయంలో విద్యార్థులకు క్లౌడ్ టెక్నాలజీపై శుక్రవారం అవగాహన కల్పించారు. అమెజాన్ కంపెనీ బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్ శివ పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు క్లౌడ్ టెక్నాలజీపై అవగాహన పెంచుకుంటే ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని చెప్పారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ పల్లవి, సిబ్బంది పాల్గొన్నారు.

సేవా గుణం అలవర్చుకోవాలి

- జిల్లా సైనిక సంక్షేమ అధికారి కృష్ణారావు



రగ్గులు అందజేస్తున్న కృష్ణారావు

విజయనగరం ఫోర్ట్: సేవాగుణాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని జిల్లా సైనిక సంక్షేమ అధికారి మజ్జి కృష్ణారావు అన్నారు. స్థానిక విహాన్ సంస్థ కార్యాలయంలో సభ్యులకు తమన్నా ఫౌండేషన్ సమకూర్చిన 40 రగ్గులను ఆయన శుక్రవారం అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు చేయూతనివ్వడంలో సంతృప్తి ఉందన్నారు. కార్యక్రమంలో డీపీఎం బాలాజీ, న్యాయ సలహాదారులు శ్రీదేవి, రామకృష్ణారావు, మజ్జి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సర్వీసు ప్రారంభం



ఆర్టీసీ బస్సు సేవలు ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

నెల్లిమర్ల రూరల్: మండలంలోని సతివాడ గ్రామంలో ఆర్టీసీ బస్సు సేవలను శుక్రవారం ప్రారంభించారు. కొన్నేళ్ల క్రితం అలుగోలు నుంచి విజయనగరం పట్టణానికి బస్సు సేవలందించేది. గత ప్రభుత్వ హయాంలో బస్సు సేవలు నిలుపదల చేయడంతో విద్యార్థులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ విషయం వైస్ ఎంపీపీ సారిక వైకుంఠం ఆర్టీసీ చైర్‌పర్సన్ బంగారమ్మ దృష్టికి తీసుకువెళ్లడంతో ఆమె ఉన్నతాధికారులతో మాట్లాడి బస్సును పునరుద్ధరించారు. ఎంపీపీ అంబళ్ల సుధారాణి ఆర్టీసీ బస్సు సేవలను లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాశినాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములనాయుడు, మండల అధ్యక్షుడు చనమళ్ల వెంకటరమణ, టూరిజం బోర్డు రాష్ట్ర డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ సారిక వైకుంఠం, సర్పంచ్ అలుగోలు బంగారమ్మ, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

29 నుంచి ఇంటింటికీ బీఎల్‌ఓలు

నెల్లిమర్ల: బీఎల్‌ఓలు ఈ నెల 29 నుంచి ఇంటింటికీ వెళ్లి ఓటర్ల జాబితా పరిశీలించాలని తహసీల్దార్ డి.ధర్మరాజు తెలిపారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. ఈ నెల 29 నుంచి బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్లు జాబితా పరిశీలించి సవరణలు చేయాలని సూచించారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు దాటిన యువతీ యువకులను ఓటర్లుగా నమోదు చేయాలని, చనిపోయిన వారు జాబితాలో ఉంటే మరణ ధ్రువీకరణ పత్రం పరిశీలించి తొలగింపు చేయాలని సూచించారు. ఒకే పేరు మీద రెండు చోట్ల ఓట్లు ఉంటే తొలగింపు, డోర్ నంబరు తేడాలను పరిశీలించి సవరణలు చేయాలని పేర్కొన్నారు. వచ్చే నెల 9లోగా ఆయా పోలింగ్ కేంద్రాలు పరిధిలోని బీఎల్‌ఓలు చేర్పులు, మార్పులు, సవరణలు పూర్తి స్థాయిలో జరపాలని తెలిపారు.

వైభవంగా అయ్యప్పస్వామి మహా పడిపూజ

నెల్లిమర్ల రూరల్: మండలంలోని ఒమ్మి గ్రామంలో అయ్యప్పస్వామి మహా పడిపూజా కార్యక్రమాన్ని శుక్రవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. స్వామి 18 మెట్లను పూల మాలలతో సుందరంగా అలంకరించి అయ్యప్ప, గణపతి, కుమారస్వామి, పరమేశ్వర, దుర్గా మాత చిత్ర పఠాలకు విశేష పూజలు చేశారు. మాలధారణ భక్తుల శరణు ఘోషల నడుమ భజనలు, కీర్తనలు పాడుతూ పడి పూజను కనుల పండువగా జరిపించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు.

ఏపీకి మళ్లీ మళ్లీ జగనే కావాలి

రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా మళ్లీ మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డే ముఖ్యమంత్రిగా కావాలని పలువురు ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. జగన్‌తోనే రాష్ట్రంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టాక రాష్ట్రంలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం శుక్రవారం పలుచోట్ల జరిగింది. ప్రజల ఆర్థిక ప్రమాణాలు మరింత మెరుగుపడాలంటే ఎప్పుడూ ఆంధ్రప్రదేశ్‌కు జగన్‌మోహన్‌రెడ్డే ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. – సాక్షి నెట్‌వర్క్



పూసపాటిరేగ: చింతపల్లి సచివాలయ 1 పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు



విజయనగరం: నగరంలో కార్యకర్తలకు కిట్లు పంపిణీ చేస్తున్న పార్టీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు



డెంకాడ: బంటుపల్లిలో ఆంధ్రకు జగనే ఎందుకు కావాలి బుక్‌లెట్ ఆవిష్కరిస్తున్న ఎంపీపీ వాసుదేవ రావు, వైస్ ఎంపీపీ తమ్మనాయుడు తదితరులు



నెల్లిమర్ల: గాంధీనగర్ కాలనీలో వైఎస్సార్‌సీపీ పార్టీ జెండాను ఎగురవేస్తున్న నగర పంచాయతీ అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు తదితరులు



భోగాపురం: చెరుకుపల్లిలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి



నెల్లిమర్ల రూరల్: అలుగోలు గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ సుధారాణి, జెడ్పీటీసీ సభ్యుడు సన్యాశినాయుడు, తదితరులు



విజయనగరం రూరల్: జొన్నవలసలో సంక్షేమ పథకాల డిజిటల్ ఫ్లెక్స్ బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ మామిడి అప్పలనాయుడు తదితరులు

తాగునీటి కష్టాలకు చెక్

- రూ.39 లక్షలతో జొన్నగుడ్డిలో నూతన పైప్‌లైన్‌లు ఏర్పాటు
- శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల



పైప్‌లైన్‌ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: నగరం నడిబొడ్డున గల 27 డివిజన్ జొన్నగుడ్డి పరిసర ప్రాంతాల ప్రజల శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారానికి పైపులైన్లు ఏర్పాటు ప్రక్రియకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి శంకుస్థాపన చేశారు. శుక్రవారం ఆ ప్రాంతంలోని పెద్ద వీధికి చేరుకున్న ఆయనకు స్థానిక నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, స్థానిక కార్పొరేటర్‌లతో కలిసి కొబ్బరికాయలు కొట్టి పైప్‌లైన్‌ల నిర్మాణ పనులు ప్రారంభించారు. అనంతరం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల మాట్లాడుతూ 27 డివిజన్‌లోని జొన్నగుడ్డి, రెల్లి వీధి, పెద్దవీధి, మజ్జి వీధి, బారిక వీధి, రూప్పావీధి, స్టేడియం పేట తదితర ప్రాంతాలతో పాటు 26వ డివిజన్‌లో కొంత భాగానికి శాశ్వత తాగునీటి పరిష్కారానికి పైప్ లైన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. 39 లక్షల రూపాయలతో ఏర్పాటు చేస్తున్న పైప్‌లైన్‌లతో ప్రతి ఒక్కరికి తాగునీరు లభించే అవకాశం ఉంటుందన్నారు. నగర ప్రజల దాహార్తిని తీర్చేందుకు కోట్లాది రూపాయలను వెచ్చించామన్నారు. స్టోరేజ్ పాయింట్లను పెంచామన్నారు. గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామన్నారు. అవసరమైన వారందరికీ ఇంటింటి కుళాయిలను అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో నగర మేయరు వెంపడాపు విజయలక్ష్మి, స్థానిక కార్పొరేటర్ దుప్పాడ సునీత, జోనల్ ఇన్‌చార్జిలు రెడ్డి గురుమూర్తి, బొద్దాన అప్పారావు, మాజీ కౌన్సిలర్లు సునీత, దుప్పాడ పైడి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన



రైతుల సమక్షంలో పంటకోత ప్రయోగం చేస్తున్న ఏఓ, సిబ్బంది

డెంకాడ: పంటల సాగులో రైతులకు విత్తనం నుంచి విక్రయం వరకూ అవగాహన అవసరమని మండల వ్యవసాయాధికారిణి పూడి నిర్మల అన్నారు. మండలంలోని సింగవరం పరిధిలో డాక్టర్ వైఎస్సార్ పొలంబడి శుక్రవారం నిర్వహించారు. ఏఓ నిర్మల మాట్లాడుతూ సింగవరంలో 14 వారాల పాటు పొలంబడి కార్యక్రమాల ద్వారా రైతులకు వరి విత్తనం తయారీ, పొలంలో వేయడం నుంచి విక్రయం వరకూ అవగాహన కల్పించామన్నారు. పొలంబడిలో భాగంగా కొర్నాన రమణ పొలంలో 25 చదరపు మీటర్ల విస్తీర్ణంలో వ్యవసాయాధికారులు వరి పంటకోత ప్రయోగం చేశారు. 21.265 కిలోల దిగుబడి వచ్చిందని వ్యవసాయాధికారి నిర్మల తెలిపారు. దీని ఆధారంగా ఎకరాకు రూ.29 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందని వివరించారు. కార్యక్రమంలో ఏఈఓ బి.రామకోటి, ప్రకృతి వ్యవసాయం సీఏ జుజాత, రెడ్డి ఫౌండేషన్ ప్రతినిధి లీల, రైతులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే జగనన్న ఆకాంక్ష



చింతపల్లిలో లబ్ధిదారుకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే అప్పలనాయుడు తదితరులు

- 'గడప గడప'లో ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

పూసపాటిరేగ : ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆకాంక్ష అని నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. చింతపల్లి – 1 సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం మంజూరు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. లబ్ధిదారులు పొందిన సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లను అందజేసారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొంత మంది ఇంటి బిల్లులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయగా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయ, వలంటీరు వ్యవస్థ ద్వారా పథకాల లబ్ధిని నేరుగా ప్రజల ఖాతాలో సీఎం జగన్‌మోహన్ రెడ్డి జమ చేస్తున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చారని తెలిపారు. చింతపల్లిలో సుమారు రూ.25 కోట్లతో మత్స్యకారుల చిరకాలం కోరిక ఫ్లోటింగ్‌జెట్టీని మంజూరు చేయించామన్నారు. మత్స్యకారుల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పని చేస్తున్నాం అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పి.అప్పలనాయుడు, వైస్ ఎంపీపీలు అల్లాడ రమేష్, ఎన్.సత్యనారాయణరాజు, జిల్లా మత్స్యకార సొసైటీ అధ్యక్షుడు బర్రి చినఅప్పన్న, సర్పంచ్ బర్రి ముసలి, తహసీల్దార్ ఇ. భాస్కర రావు, ఎంపీడీఓ ఎం.రాధిక, ఈఓపీఆర్‌డీ శ్రీనివాస రావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ప్రవీణ్‌శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గజలక్ష్మి అమ్మవారికి పంచామృతాభిషేకాలు



అమ్మవారికి అభిషేకాలు నిర్వహిస్తున్న అర్చకులు

విజయనగరం రూరల్: మండలంలోని దుప్పాడ గంగానగర్‌లోని శ్రీ క్షేత్రమ్‌లో కొలువై ఉన్న శ్రీఅష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వేంకటేశ్వరుని దేవాలయంలో గజలక్ష్మి అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు చామర్తి రమేష్ ఆచార్యులు, శ్రీనివాస్ రమేష్ ఆచార్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి స్నపనం, పంచామృతాభిషేకాలు, అర్చన నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

మహా ధర్నాను విజయవంతం చేయాలి

విజయనగరం పూల్‌బాగ్: కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు తిప్పికొట్టాలనే లక్ష్యంతో సీఐటీయూ దేశ వ్యాప్తంగా మహ పడావో కార్యక్రమం చేపట్టింది. అందులో భాగంగానే ఈ నెల 27, 28 తేదీల్లో విజయవాడ జింకానా గ్రౌండ్లో సీఐటీయూ ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహిస్తున్నామని దీనికీ విజయనగరం నుంచి కార్మికులు కదలి రావాలని సీఐటీయూ నగర కార్యదర్శి బి.రమణ పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలో కన్యకా పరమేశ్వరీ కోవెల జంక్షన్ లో భవన నిర్మాణ కార్మికులతో వాల్ పోస్టర్లు విడుదల చేశారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు త్రినాథ్, తదితరులు పాల్గొన్నారు.

కాలజ్ఞాన స్ఫూర్తి ప్రదాత వీరబ్రహ్మేంద్రస్వామి



వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహావిష్కరణ చేస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు
- నగరంలో కార్పొరేషన్ కార్యాలయం జంక్షన్‌లో జగద్గురు విగ్రహావిష్కరణ

విజయనగరం: కాలజ్ఞాన స్ఫూర్తి ప్రదాత జగద్గురు శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి కాంస్య విగ్రహాన్ని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. విజయనగరం మున్సిపల్ కార్యాలయం జంక్షన్‌లో విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంస్య విగ్రహాన్ని శుక్రవారం ఇరువురు ప్రజాప్రతినిధులు ఆవిష్కరించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో వీరబ్రహ్మేంద్రస్వామి భక్తులు పాల్గొన్నారు. అనంతరం 4వ డివిజన్ కార్పొరేటర్ మారోజు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ భూత భవిష్యత్ వర్తమాన కాలాలకు మార్గనిర్దేశం చేస్తూ కాలజ్ఞానాన్ని రచించి మానవాళికి అందించిన గొప్ప శక్తివంతుడు వీరబ్రహ్మేంద్ర స్వామి పేర్కొన్నారు. విగ్రహ పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. నగరంలో అనేక ప్రాంతాలలో వివిధ వర్గాల కోరిక మేరకు విగ్రహాలను, వివిధ ఆకృతులను ఏర్పాటు చేశామన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. కాలజ్ఞానాన్ని రచించి రాబోయే కాలంలో సమాజంలో జరిగే మంచి చెడులను విశదపరిచారన్నారు. ఆయన చెప్పిన విధంగానే ప్రస్తుతం అన్ని జరుగుతున్నాయని అది ఆయన ఆలోచన పటిమకు దేవుడిచ్చిన వరం లాంటిదని అన్నారు. అనంతరం పీఠాధిపతి వీరధర్మజ స్వామిని ఘనంగా సత్కరించారు. నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జానాప్రసాద్, కార్పొరేటర్ బొద్దూరు గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహాశివుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి



కోలగట్లకు పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న ఆలయ అర్చకులు

విజయనగరం: లయకారుడు మహాశివుడి యొక్క ఆశీస్సులు ప్రతి ఒక్కరిపైన ఉండాలని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ఆకాంక్షించారు. క్షీరాబ్ది ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని అయ్యకోనేరు దక్షిణ గట్టు ప్రాంతంలో ఉన్న ఉమా మహేశ్వరాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. ఆయన రాకను పురస్కరించుకుని పురోహితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో వేంచేసి ఉన్న శివలింగాన్ని ఆయన స్వహస్తాలతో క్షీరాన్ని వేసి అభిషేకాలు నిర్వహించారు. శివుని యొక్క ఆశీస్సులు అందుకున్న అనంతరం పండితులు వేదాశీర్వచనాలను అందజేశారు. కార్యక్రమంలో దేవాలయ అర్చకులు మురపాక శ్రీనివాస శర్మ, సందీప్ శర్మ, స్థానిక నాయకులు, శివ భక్తులు పాల్గొన్నారు.

సచివాలయాలను పరిశీలించిన ఎంపీపీ



ద్వారపూడి సచివాలయంలో సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపీపీ అప్పలనాయుడు

విజయనగరం రూరల్: మండలంలోని కొండకరకాం, ద్వారపూడి, గుంకలాం గ్రామ సచివాలయాలను ఎంపీపీ మామిడి అప్పలనాయుడు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సచివాలయాల్లో ఉద్యోగుల హాజరు పట్టీ, మూమెంట్ రిజిస్టర్లను పరిశీలించారు. గ్రామాల్లోనే ప్రజలకు ప్రభుత్వ సేవలు అందేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను నెలకొల్పి, ఉద్యోగులను, వలంటీర్లను నియమించడం జరిగిందన్నారు. సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న అన్ని శాఖల సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి, సక్రమంగా సేవలు అందించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిన వారిపై చర్యలకు సిఫార్సు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

యాంటీ బయోటిక్స్ వాడకం తగ్గించాలి

- డీఎంహెచ్‌ఓ డాక్టర్ భాస్కరరావు



ర్యాలీని ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌ఓ డాక్టర్ భాస్కరరావు

విజయనగరం ఫోర్ట్: యాంటీ బయోటిక్స్ వాడకం ఎక్కువగా ఉన్నందున దీన్ని తగ్గించడానికి యాంటీ మైక్రోబయల్ రెసిస్టెన్స్ ముగింపు వారోత్సవాలు నిర్వహించనున్నట్టు డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఎస్.భాస్కరరావు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మనిషి శరీరంలో కంటికి కనిపించని సూక్ష్మమైన బాక్టీరియా, వైరస్, పారసైట్‌లు, ఫంగస్, వంటి అనేకమైన సూక్ష్మ క్రిములు మనిషి శీరంలో లోపల బయట తిరుగుతూనే ఉంటాయన్నారు. వీటిని మైక్రోల్స్ అని పిలుస్తారని చెప్పారు. ఈ మైక్రోల్స్ కేవలం మేలు చేయడమే కాదు కొన్ని సందర్భాల్లో కీడు చేస్తుంటాయన్నారు. మనుషులతో పాటు జంతువులకు మొక్కలకు హాని చేస్తుంటాయన్నారు. అందుకే మికరోబియల్ టీకాలను శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసారని తెలిపారు. ఇవి మైక్రోల్స్‌ను అంతం చేయడం లేదా వ్యాప్తిని తగ్గించడం చేస్తుంటాయని అన్నారు. మైక్రోల్స్ ఔషధ నిరోధక శక్తిని కాలానుగుణంగా పెంచుకుంటాయని, అప్పుడు టీకాలకుగాని, ఔషధాలకుగాని లొంగకుండా తయారవుతాయన్నారు. అందువలన సహజ పద్ధతిలో రోగ నిరోధక శక్తి పెంచుకోవడం చాలా అవసరమన్నారు. ప్రపంచ వ్యాప్తంగా యాంటీ బయటిక్స్ వాడకం మితిమీరుతోందన్నారు. 2000 నుంచి 2015 మధ్య ఇది 65 శాతం పెరిగిందింటే తీవ్రతను అర్థం చేసుకోవచ్చునన్నారు. కార్యక్రమంలో జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ కె.రాణి, మైక్రో బయాలజిస్ట్ డాక్టర్ అరుణశ్రీ, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ సూర్యనారాయణ, డీఐఓ ఆర్.అచ్యుతకుమారి, డెమో చిన్నతల్లి, తదితరులు పాల్గొన్నారు.

వడ్డి పోలమాంబకు విశిష్ట పూజలు



వడ్డి పోలమాంబ అమ్మవారు

విజయనగరం టౌన్: శ్రీ శబరి రెల్లికుల సంక్షేమ సంఘం, లంకాపట్నం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్డి పోలమాంబ జాతర మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారికి విశిష్ట పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పంచామృతాలతో అభిషేకాలు, అర్చనలు చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ డిసెంబరు 13న బుధవారం సాయంత్రం 6 గంటలకు సంబరం బయలుదేరుతుందని, రాత్రి 12 గంటల తర్వాత గురువారం అమ్మవారి నిమజ్జన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అమ్మవారి అనుపు లంకాపట్నం వీధి నుంచి ఊరేగింపుగా బయలుదేరుతుందన్నారు. ఉత్సవంలో అమ్మవారిని దర్శించి, తరించాలని కోరారు.